# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 17-02-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. తిరుపతి వేదికగా జరిగే అంతర్జాతీయ దేవాలయాల సదస్సు మరి కొద్ది సేపట్లో ప్రారంభం కానున్నది.**

**2. రాష్ట్రానికి 26 కోట్లకు పైగా ఉపాధి పని దినాలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.**

**3. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి సహాయం అందించాలని కేంద్ర చేనేత, జౌళి శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.**

**4. గుంటూరు జిల్లాలో జరిగిన రహదారి ప్రమాదంలో ముగ్గురు వ్యవసాయ కూలీలు మరణించారు.**

**5. దేశంలో డ్రోన్ల వినియోగం పెద్ద్ ఎత్తున జరుగుతోంది.**

===========================

తిరుపతి వేదికగా జరిగే అంతర్జాతీయ దేవాలయాల మూడు రోజుల సదస్సు మరి కొద్ది సేపట్లో ప్రారంభం కానున్నది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సదస్సును ప్రారంభించ నుండగా ...., మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వేంకటేశ్వర్ తెలిపారు. సనాతన ధర్మం, ధార్మిక కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్న అంత్యోదయ ప్రతిష్టాన్ సంస్థ ఈ సదస్సు నిర్వహిస్తోంది. 58 దేశాలలోని ఒక వెయ్యి 581 ఆలయాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఆలయ నిర్వహణకు సంబంధించిన వినూత్న విధానాలు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడం, స్థిరమైన పర్యావరవరణ వ్యవస్థలు తదితర అంశాలపై మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సు చర్చిస్తుంది.

ఈ సదస్సు గురించి తిరుపతి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ మరిన్ని వివరాలు తెలియజేస్తూ ....

..వాయిస్.. 28 సెకన్లు

------------------------

తిరుమలలో పాయకరావుపేట నియోజకవర్గంలోని ఉపమాకలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం-టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకారంఅవసరమని దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్.నాయుడుని... హోంమంత్రి వి.అనిత కోరారు. తిరుమలలో ఈరోజు ఆమె ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా

కలిశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టీటిడి ఛైర్మన్ ఉపమాక ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి, పూర్వవైభవం తీసుకువస్తామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని హోంమంత్రికి హామీ ఇచ్చారు

--------------------------

పోలవరం- బనకచర్ల ప్రాజక్టుతో ఆంధ్రప్రదేశ్ ముఖ చిత్రం మారనుందని సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ గోపాల కృష్ణ తెలిపారు. విజయవాడలో ఈ రోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ .... ఈ ప్రాజెక్టుతో రాయలసీమ..., ఉమ్మడి ప్రకాశం...., నెల్లూరు..., గుంటూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డును అమరావతిలోనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆళ్ళ గోపాల కృష్ణ పేర్కొన్నారు.

--------------------------

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి 2025 -26 సంవత్సరానికి 26 కోట్ల 77 లక్షల పని దినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్‌ను రాష్ట్ర అధికారులు నిన్న డిల్లీలో కలుసుకుని ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. వివిధ రకాల పనులకు హాజరవుతున్న శ్రామికుల సంఖ్య భారీగా పెరుగుతున్నందున రాష్ట్రానికి పని దినాల కేటాయింపు కూడా పెంచాలని రాష్ట్ర అధికారులు కోరారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ ..., గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ..., సంచాలకులు కృష్ణ తేజ ...., ఉపాధి హామీ పథకం సంచాలకులు షణ్ముఖ్‌లతో కూడిన రాష్ట్ర అధికారుల బృందం .... ఈ ఏడాదిలో ఇప్పటి వరకు పని దినాల వినియోగంపైన కూడా సమగ్ర నివేదిక సమర్పించింది.

--------------------------

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆరోగ్య ...., మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న 15 సంవత్సరాలలోపు బాల బాలికలను గుర్తించి వారికి విస్తృత స్థాయిలో చికిత్స అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కేంద్ర ఆరోగ్య మిషన్ ఇందుకోసం సమకూర్చిన వాహనాన్ని భీమవరంలో ఆమె ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ....

.. వాయిస్...30 సెకన్లు

జిల్లా వైద్య ..., ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భానూ నాయక్ మాట్లాడుతూ ..... ఆరోగ్య సమస్యలను చిన్న వయసులోనే గుర్తించగలిగితే సులువుగా వాటిని నివారించవచ్చని సూచించారు.

--------------------------

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి చేయూత నివ్వాలని రాష్ట్ర చేనేత ..., జౌళి శాఖ మంత్రి సవిత కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత్ టెక్స్ ప్రదర్శన సందర్భంగా డిల్లీలో కేంద్ర చేనేత ...,.జౌళి శాఖల మంత్రి గిరిరాజ్ సింగ్ ను నిన్న కలుసుకున్న సందర్భంగా ఆమె ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. నేతన్నలకు ఏడాది

పొడవునా పని కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో నూతన జౌళి పార్కులు, ఇతర చేనేత ప్రదర్శనలను ఏర్పాటు చేయనున్నామని, కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటే ....నేతన్నలకు మరింత ఆర్థిక భరోసా కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి సవిత కోరారు. ఇందుకు ... కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు.

-----------------------------

కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ విచారణ నాలుగవ రోజుకు చేరుకుంది. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో నియమించిన సిట్ అధికారులు తిరుపతిలోని అలిపిరి వద్దనున్న కార్యాలయంలో నిందితులను విచారిస్తున్నారు. నిందితుల విచారణ పూర్తయిన తరువాత సుప్రీంకోర్టుకు నివేదికను సిట్ అధికారులు అందించనున్నారు.

-----------------------------

గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని నారాకోడూరు సమీపంలో ఈరోజు తెల్లవారుజామున జరిగిన రహదారి ప్రమాదంలో ముగ్గురు మహిళా శ్రామికులు అక్కడికక్కడే మరణించారు. వ్యవసాయ పనుల నిమిత్తం వీరు సుద్దపల్లి నుండి మంగళగిరికి ఆటోలో వెడుతుండగా ఒక బస్సు ఢీ కొని ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మరొక ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. పొగ మంచు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.

రహదారి ప్రమాదంలో ముగ్గురు వ్యవసాయ కూలీలు మరణించడం పట్ల ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇలా ఉండగా.. రహదారి ప్రమాదం పట్ల కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విచారం వ్యక్తం చేశారు.

కాగా... శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర ఆస్పత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించగా.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

-----------------------------

గులియన్ బారే సిండ్రోమ్ వ్యాధితో గుంటూరులో నిన్న ఒక మహిళ మృతి చెందారు. ప్రకాశం జిల్లా అలసందపల్లి గ్రామానికి చెందిన ఆమె కాళ్ళు చచ్చుబడి పోవడంతో మెరుగైన వైద్యం కోసం మూడు రోజుల క్రితం గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చేరారు. దీంతో .... న్యూరాలజీ విభాగం వైద్యులు ఆమెను ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉంచి చికిత్స అందించారు. అయినప్పటికీ .... ఫలితం లేకపోయిందని ఆమె నిన్న మరణించారని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ ఎస్. ఎస్.వి. రమణ ఒక ప్రకటనలో తెలిపారు. మరొక అయిదుగురు బాధితులు చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారని ...., ఒకరు వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు.

-----------------------------

దేశం సాంకేతికంగా పురోగామిస్తోందనడానికి నిదర్శనంగా డ్రోన్ల వినియోగం పెద్ద ఎత్తున జరుగుతోంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 29 వేల 501 డ్రోన్లు నమోదయ్యాయని కేంద్ర పౌర విమానయాన శాఖ వెల్లడించింది. అత్యధికంగా ఢిల్లీలో 4 వేల 882 డ్రోన్లు ..., తమిళనాడు లో 4 వేల 588 డ్రోన్లు ...., మహారాష్ట్రలో 4 వేల 132 ....డ్రోన్లు నమోదయ్యాయి.

మరొక వైపు ..... హర్యానాలో 3 వేల 689...., కర్నాటక లో 2 వేల 516 డ్రోన్లు ..., తెలంగాణాలో ఒక వెయ్యి 928 ...., గుజరాత్‌లో ఒక వెయ్యి 338 ...., కేరళలో ఒక వెయ్యి 318 డ్రోన్లు ఉన్నాయి.

-------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎం.వెంకట్రావు కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 25 సెకన్లు....

======================